

మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 30 | ఆగస్టు | 2023 | పేజీలు : 8


## బిఆర్ఎస్‌తోనే

# అభివృద్ధి సాధ్యం

-నర్సంపేట బీజేపి గ్రామ కమిటీని రద్దు చేసిన యువత

-ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరిక

-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి




దౌల్తాబాద్, ఆగస్టు 29, మనం న్యూస్‌: బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోనే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీలోని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని నర్సంపేట, తిరుమలాపూర్ గ్రామస్తులు ఎంపికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని నర్సంపేట బీజేపి గ్రామ కమిటీని యువత రద్దు చేసి ఎంపి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎంపి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు దనియోజకవర్గంలో గెలిచిన నాటి నుండి నేటి వరకు చేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీజేపి పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి యువత చేరడం శుభపరిణామమన్నారు. రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్, మంత్రి

మిగతా 2లో..

## పేద ప్రజల కోసం

# పాటుపడేది కాంగ్రెస్

రెండవ కన్ను దుబ్బాక అభివృద్ధికి హరీష్ ఏం చేసాడో చెప్పాలి

ఉద్యమ కుటుంబానికి ద్రోహం చేసిన బిఆర్ఎస్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

8లో



# వచ్చే నెలలో సమీకృత కార్యాలయాలు పూర్తి చేయాలి

### నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

జగదేవ్‌పూర్, ఆగస్టు 29, మనం న్యూస్‌: సెప్టెంబర్ 20వ తేదీలోపు మండల సమీకృత కార్యాలయ సముదాయాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఐఓసి భవన పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, ఐసిలో కరెంటు కనెక్షన్‌కై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి ప్రతి కార్యాలయానికి ప్రత్యేక మీటర్లు అమర్చాలన్నారు. ప్రతి కార్యాలయానికి మిషన్‌భగీరథ కనెక్షన్ ఇవ్వాలన్నారు. ప్రజల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

### -మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ గ్రామంలో, కొండపోచమ్మ ఆలయ పరిసరాల్లో మురుగునీరు రోడ్లపై పారుతుందని సర్పంచ్ రజిత రమేష్ కలెక్టర్



దృష్టికి తీసుకు వచ్చారు. కాగా దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, మురుగునీటి కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య గ్రామాలే లక్ష్యంగా ప్రతి గ్రామ సర్పంచ్ పని చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డీఓ బన్సీలాల్, ఎంపిపి బాలేశం గౌడ్, స్థానిక సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, డిఈ రభాకర్, ఎంఆర్ఓ శ్రవణ్‌కుమార్, ఆర్ఐ నాగరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్ వర్మ, విద్యుత్ ఏఈ చంద్రమోహన్, పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి, తీగుల్ నర్సాపూర్ సర్పంచ్ రజిత రమేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

హరీష్‌రావుల సహకారంతో దుబ్బాక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, నేడు బీజేపి ఎమ్మెల్యే రాకతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం తన కర్తవ్యంగా నియోజకవర్గానికి రావాల్సిన నిధులను మంజూరు చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో అందరూ సమన్వయంతో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రిగా నిలబెట్టాలని ఆయన కోరారు. వచ్చే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, యువత బిఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని సూచించారు. నర్సంపేట గ్రామంలో రూ. 10 లక్షలతో డ్రైనేజీ, రూ.5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి, స్థానిక హనుమాన్ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా వేసిన బోరు మోటారును ప్రారంభించి సిసి రోడ్డు, మాల సంఘం, మినీ ఫంక్షన్ హాల్ తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అంతకుముందు డా. బిఆర్. అంబేద్కర్, చాకలి ఐలమ్మ, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, నర్సంపేట గ్రామ సర్పంచ్ వంచ స్వప్న జనార్ధన్‌రెడ్డి, తిరుమలాపూర్ సర్పంచ్ గడ్డమీది భాగ్య ఎల్లం, వైస్ ఎంపిపి శేఖర్‌రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఇప్ప లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ రహీమొద్దీన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు స్టీవెన్‌రెడ్డి, ఎంపిటిసిలు జోడు నవీన్, బండారు దేవేందర్, ఏఎంసి దొమ్మాట మాజీ సర్పంచ్ మోహన్‌రావు, సర్పంచ్‌లు దార సత్యనారాయణ, శ్రీనివాస్, చిత్తారి గౌడ్, స్వామి, ఏఎంసి వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, మండల కో ఆప్షన్ అహ్మద్, దండోరా శివరాజ్, డైరెక్టర్లు నాగరాజు, ఇప్ప దయాకర్, గంగాధర్, రవి తదితరులు పాల్గొన్నారు.





## సమీకృత కార్యాలయ భవన నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్



కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్‌ః కొండపాకలో నిర్మిస్తున్న సమీకృత కార్యాలయ భవన సముదాయ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావడంతో మిగతా చిన్న చిన్న పనులు అన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని, మరో పదిహేను రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట అధికారులు, నాయకులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



తొగుట, ఆగస్టు 29, మనం న్యూస్‌ః తొగుట మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాసర్ల స్వామి కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు తొగుట మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కాసర్ల నర్సింలు మంగళవారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు ఎల్లప్పుడూ ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి తోచిన విధంగా సహాయం చేసే ప్రజా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజు, బిక్షపతి, మల్లేశం, భూపతి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీపౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవిత ధారణ జరుపుకోవాలి

### పురోహితులు విఠల రాజపున్నయ్య శర్మ



మిరుదొడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్‌ః ఈ నెల 31న రాఖీ పౌర్ణమి సందర్భంగా యజ్ఞోపవిత ధారణ కార్యక్రమాలు జరుపుకోవాలని పురోహితులు విఠల రాజపున్నయ్య శర్మ తెలిపారు. మంగళవారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నిజశ్రావణ మాసం పౌర్ణమి రెండు రోజులు, ఈనెల 30 బుధవారం పౌర్ణమి ఉదయం 10:18 గంటలకు ప్రారంభమై 31వ తేదీ గురువారం ఉదయం 8:18 గంటల వరకు పౌర్ణమి ఉంటుందన్నారు. బుధవారం ఉదయం 10:18 నుండి రాత్రి 9 గంటల వరకు భద్రకాలం ఉన్నందున ఆ సమయంలో అన్నదమ్ములకు రాఖీ కట్టకూడదన్నారు. ఈనెల 31వ గురువారం ఉదయం 6 గంటల నుండి 8:18 గంటల మధ్య రాఖీ కడితే అన్నదమ్ములకు శుభం కలుగుతుందన్నారు.

## యువకుడి అదృశ్యం



పాపన్నపేట, ఆగస్టు 29, మనం న్యూస్‌ః తన కుమారుడు కనిపించడం లేదని ఓ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన పాపన్న పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండ కేంద్రానికి చెందిన కనికంటి రాములు కుమారుడు కనికంటి రాజు (36) కారు డ్రైవర్‌గా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు నెలల నుండి వెతుకుతున్నా ఆచూకీ లభ్యం కావడం లేదని, బంధువుల దగ్గర వెతికినా ఫలితం లేకపోవడంతో తల్లి కనికంటి మణెమ్మ మంగళవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పాఠశాల విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ల బహుకరణ

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్‌ః కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం వాటర్ ఫిల్టర్‌లను బహుకరించారు. విద్యార్థులు శుద్ధ నీటిని తాగడం కోసం 1991–91 బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు ఈ వాటర్ ఫిల్టర్‌ను అందించారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే సదుద్దేశంతో విద్యార్థుల ఆరోగ్య రీత్యా వారికి శుద్ధ నీటినిం అందించేందుకు ఈ వాటర్ ఫిల్టర్లను అందించడం జరిగిందన్నారు. కావున విద్యార్థులు నిత్యం శుద్ధమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.




## మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో

# వచన కవిత పోటీలు

### మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్‌ః ప్రజాకవి కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవిత్వం పోటీలు నిర్వహిస్తున్నట్లు మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచారి, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, ఉపాధ్యక్షులు అలాజ్‌పూర్ శ్రీనివాస్, ప్రముఖ కవి, రచయిత తైదల అంజయ్య, తెరసం అధ్యక్షులు పొన్నాల బాలయ్య, మరసం ప్రతినిధి మామిండ్ల లక్ష్మారెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్‌లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని 25 సంవత్సరాలలోపు వయసున్న పాఠశాల, కళాశాల విద్యార్థులు, యువతీ యువకులు తమ కవితలను పంపి ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలు, సమానత్వం, తెలంగాణ సాంస్కృతిక విశిష్టత, ఇతివృత్తాలుగా కవితలు రాయవచ్చని, ఇందులో ఏదేని అంశాన్ని ఎంచుకొని కవిత రాయాలన్నారు. ప్రథమ బహుమతిగా రూ. 1500, ద్వితీయ బహుమతిగా రూ. 1000ల నగదు ప్రోత్సాహం ఇవ్వబడుతాయన్నారు. ఆసక్తి గలవారు సెప్టెంబర్ 6వ తేదీలోగా సిద్దిపేట ప్రెస్‌క్లబ్ మేనేజర్ మైసారెడ్డికి అందించాలని సూచించారు. వివరాలకు 94905 24724, 84999 90345, 94412 44773, 98668 62983 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.



# ప్రజలపై భారం మోపుతున్న కేంద్రం




సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్‌: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలపై నిత్యావసరాలు, గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు పెంచి మోయలేని భారం మోపుతుందని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య మండిపడ్డారు. సిపియం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన

**-కేంద్ర ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా సమరశీల పోరాటం**

**-సిపియం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య**

హాజరై మాట్లాడారు. బీజేపీ పాలనలో సాధారణ మధ్యతరగతి ప్రజలపై ధరల పెరుగుదలతో విపరీతమైన భారం పడుతుందన్నారు. మత కలహాలను రెచ్చగొడుతూ ఓటుబ్యాంకు పొందడానికి బీజేపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వ్యతిరేక విధానాలపై, ధర పెరుగుల, నిరుద్యోగ సమస్యలపై సిపియం ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ముస్లింలు, హిందువులు కలిసి నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘటనను గుర్తు చేశారు. అసైన్డ్ భూములను ప్రజల వద్ద నుండి తీసుకొని అమ్మడానికి పెట్టారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. సెప్టెంబర్ 1 నుండి 7వ రకు ప్రభుత్వ విధానాలపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని, సెప్టెంబర్ 10 నుండి 17 వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 16వ తేదీన సిద్దిపేటలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలస్వామి, నాయకులు శశిధర్, కళావతి, భాస్కర్, రవికుమార్, అరవింద్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన దళిత వర్కింగ్ జర్నలిస్టులు



చేర్యాల, ఆగస్టు 29, మనం న్యూస్‌: చేర్యాల పట్టణ కేంద్రంలో తహసీల్దార్ జోగినిపల్లి రాజేశ్వర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ పాత్రికేయుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజలకు రెవెన్యూపరమైన సేవలు అందించి ప్రజల్లో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కర్రోళ్ల నవజీవన్, దాసు మహేందర్, తాడెం యాదగిరి, సిలివేరు నవీన్‌కుమార్, మైసంపల్లి నాగరాజు, చింతల విజయ్‌కుమార్, నాగరాజు, మల్లిగారి బిక్షపతి, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాలు



కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్‌: కుకునూరుపల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త హనుమాన్ దేవస్థాన యూత్ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా పసులకాడి తిరుపతి నియామకం**



మిరుదొడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్‌: మిరుదొడ్డి మండల కేంద్రంలోని కొత్త హనుమాన్ దేవస్థాన యూత్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పసులకాడి తిరుపతి, ఉపాధ్యక్షులుగా కుంట స్వామి, కుంట శేఖర్, కోశాధికారిగా మహేష్, ఆకాష్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, అజయ్, సలహాదారులుగా కమలాకర్‌రెడ్డి, నరేష్‌కుమార్, సభ్యులుగా మధు, కర్ణాకర్, నవీన్, వెంకటరెడ్డి, స్వామి, చందు, ఉదయ్, ఆంజనేయులు నరేందర్, కృష్ణతోపాటు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసారి జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు, యూత్ సభ్యులు సహకరించాలని కోరారు.

## బాధితురాలికి ఫోన్ అప్పగించిన ఎస్ఐ నరేందర్‌రెడ్డి




బెజ్జంకి, ఆగస్టు 29, మనం న్యూస్‌: కోహెడ మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన బోలుమల్ల జ్యోతి ఈనెల 25వ తేదీన గాగిల్లాపూర్ గ్రామంలో ఫోన్ పోగొట్టుకున్నారు. ఈ విషయమై బెజ్జంకి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిఈఐఆర్ పోర్టల్ ఆధారంగా ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి మంగళవారం ఎస్ఐ నరేందర్‌రెడ్డి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా తన ఫోన్‌ను గుర్తించి తిరిగి తనకు అప్పగించినందుకు ఎస్ఐ నరేందర్‌రెడ్డికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# మూడవసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలవాలి

**-రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్**

**-కొండపోచమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టిన నాయకులు**

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్‌: గజ్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావాని రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ ఆకాంక్షించారు. మంగళవారం రోజున దేవి రవిందర్ ఆధ్వర్యంలో కుకునూరుపల్లి మండల కేంద్రం నుండి కొండపోచమ్మ ఆలయం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించి కొండపోచమ్మ ఆలయం వద్ద ముడుపు కట్టారు. ఈ సందర్భంగా దేవి రవిందర్ మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి మూడవసారి పోటీ చేయడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కేసీఆర్ గెలిచిన తర్వాత గజ్వేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్నో ఏళ్ల కుకునూరుపల్లి మండల సాధన అడిగిన వెంటనే అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులదే అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలనా సౌలభ్యం కోసం అనేక జిల్లాలు, డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన చేరువ చేశారన్నారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మూడవసారి సీఎంగా కేసీఆర్ మరోసారి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ రాష్ట్ర సభ్యురాలు కోల సద్గుణ రవిందర్, సర్పంచ్‌లు కిరణ్ కుమార్‌చారి, కోల



శ్రీనివాస్, తాడెం దశరథం, ఎల్లాయిగూడెం సర్పంచ్ రాములు, పిటి వెంకటాపూర్ సర్పంచ్ కనకయ్య, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ లక్ష్మణ్‌రాజు, ఆత్మకమిటీ డైరెక్టర్ పాల శంకర్, మాజీ ఎంపిటిసి మహేందర్, సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి, తూము శ్రీకాంత్‌రెడ్డి, తెరాస పార్టీ గ్రామ, మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించడం హర్షణీయం

**బీజేపీ మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు**



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 29, మనం న్యూస్‌: కేంద్రం ప్రభుత్వం దేశంలోని మహిళలకు రాఖీ పౌర్ణమి కానుకగా గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించడం హర్షణీయమని బీజేపి మీడియా సెల్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 200ల చొప్పున తగ్గించిందని, ఉజ్వల పథకం కింద వంట గ్యాస్ పొందిన వారికి సబ్సిడీ కింద రూ. 200లు ఇస్తుండగా ప్రస్తుత తగ్గింపుతో వారికి రూ. 400 మేర ప్రయోజనం చేకూరనుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ తగ్గింపు నిర్ణయంతో దేశంలోని 33 కోట్ల మంది వినియోగదారులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై సుమారు రూ. 7500 కోట్లు భారం పడుతుందన్నారు. అయినా పేద, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. ధరలు తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి పేద, మధ్యతరగతి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం



కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు అన్నారు. మంగళవారం మండలంలోని దుద్దెడ, బందారం గ్రామాల్లో గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యకర్తలంతా ఏకతాటిపైకి వచ్చి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. దుద్దెడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పంజాల అఖిల్ యాదవ్, ఉపాధ్యక్షులుగా గాలజులపాటి మధు, యూత్ అధ్యక్షులుగా బుడాల రాజు, గౌరవ అధ్యక్షులుగా శంభయ్యలతో కమిటీని నియమించారు. బందారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గంగుల వెంకటేశం, ఉపాధ్యక్షులుగా బట్ట రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా స్వామిలతో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శరవేగంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి

### మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అమీన్‌పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధి: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని మల్లికార్జున నగర్, ఇక్రిసాట్ కాలనీలలో రూ. 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడుతూ, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. వీటితో పాటు ఆయా కాలనీలలో పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకునే నాకే జనగామ టికెట్ ఇవ్వాలి

### పార్టీని ఏకతాటిపైకి తీసుకువస్తా

### సీఎం కేసీఆర్‌ను కోరిన బిఆర్ఎస్

### రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్

చేర్యాల, ఆగస్టు 29, మనం న్యూస్: పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ వారి క్షేమాన్ని కోరుకునే బిసి బిడ్డనైన తనకు జనగామ బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ సీఎం కేసీఆర్‌ను కోరారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మొదటి





జాబితాలో 115 మందికి టికెట్లు కేటాయించినట్లు ప్రకటించారని, కానీ జనగామ మాత్రం పెండింగ్‌లో ఉంచారని, కావున జనగామ టికెట్ తనకే ఇవ్వాలని ఆయన కోరారు. జనగామ నియోజకవర్గంలో పార్టీ వర్గాలుగా విడిపోయి గ్రూపులలో చొరబడి ఒకరినొకరు దూషించుకుంటున్నారన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే విధంగా నేడు జనగామ పరిస్థితి ఏర్పడిందన్నారు. అందరూ సమన్వయంతో ఉండాలని పార్టీ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నానన్నారు. తమకు ఇంత వరకు ఎలాంటి అవకాశాలు రానప్పటికీ ఏ రోజు కూడా పార్టీ కార్యక్రమాలు కాదనకుండా చేశామన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా చెక్కులను అందించినట్లు తెలిపారు. అదేవిధంగా వైద్యానికి డబ్బులు లేని పేద బడుగు బలహీన వర్గాల వారి కుటుంబాలను ఆదుకున్న తనకు జనగామ టికెట్ కేటాయించాలని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డివైడర్ నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### -కాంట్రాక్టర్‌ను అడిగితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం

### -ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మిరుదొడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రంలో డివైడర్ల నిర్మాణం జరుగుతుండడంతో రోడ్డుపైనే మెటీరియల్ ఉండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు రూ. 22 లక్షలతో డివైడర్ల నిర్మాణం చేపట్టడంతో కాంట్రాక్టర్ దగ్గర ఉండి పనులు జరిపించకపోడంతో ఫోన్‌లో కూలీలతో మాట్లాడడంతో డివైడర్ నిర్మాణంలో నాణ్యత లోపించడం జరుగుతుందన్నారు. డివైడర్ నిర్మాణానికి మెటీరి





యల్ రోడ్డుపైనే కుప్పలుగా పోసినప్పటికీ వన్ సైడ్ నిర్మాణం పూర్తయినప్పటికీ రోడ్డుపై ఇసుక, కంకర అక్కడక్కడ అలాగే ఉండడంతో ద్విచక్ర వాహనదారులు కిందపడుతున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాహనాలకు, పాదచారులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పని జరిగిన వెంటనే రోడ్డును శుభ్రపరచాలని కోరారు. ఈవిషయంపై కాంట్రాక్టర్‌ను అడగగా ఎలాంటి సమాధానం చెప్పకుండా చేతులు దులుపుకొని వెళ్లడంపై ఆగ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు. సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

# క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి

### జిల్లా స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరామ్

కొండపాక, ఆగస్టు 29, మనం న్యూస్: ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని సిద్దిపేట స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్, జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాల సాయిరామ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో మంగళవారం హాకీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లడుతూ ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని, క్రీడలతో ప్రశాంతంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడల్లో సిద్దిపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపడం కోసం సీఎం కేసీఆర్ మంత్రి హరీష్‌రావు సహకారంతో అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ క్రీడ అయిన హాకీని అందరూ ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ప్రతి రోజు కనీసం గంటసేపు ఆడుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో దౌల్తాబాద్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ప్రథమ స్థానం, సిద్దిపేట జట్టుకు ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో మొదటి స్థానం వేద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, ద్వితీయ స్థానంలో మర్పడగ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిలిచారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట సతీష్, సంయుక్త కార్యదర్శి దేవదాస్, వేణు, నవీన్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు.





# జై మాదన్న అంటూ యువకుల నినాదాలు

### -జనసంద్రమైన కాజిపల్లి

### -శ్రావణమాస ఉత్సవాల్లో పాల్గొన్న నీలం మధుముదిరాజ్

జిన్నారం, ఆగస్టు 29, మనం న్యూస్ః శ్రీ పెద్దమ్మ తల్లి కృపతో నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఎన్ఎంఆర్ యువ సేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండలం కాజిపల్లిలోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాలకు నీలం మధు ముదిరాజ్ మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాకులు నీలం మధు ముదిరాజ్‌కు ఘన స్వాగతం పలికారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అందరినీ సుఖ సంతోషాలతో దీవించాలని, మంచి నాయకత్వాన్ని ముందుకు తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. పెద్దమ్మ కృప వల్ల ఈసారి ఎన్నికల్లో తాను ప్రజల తరుపున పోటీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలారం బండి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి గ్రామ గ్రామాన పార్టీలకతీతంగా మద్దతు లభిస్తుందని, అందరూ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని, ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అనంతరం అభిమానులు గజమాలతో నీలం మధు ముదిరాజ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, వార్డు సభ్యులు చిరుమని సురేష్, పరివేద స్వప్న శ్రీనివాస్, పరివేద రాజు, గండి నరసింహ యాదవ్, నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య, మహేష్, లక్ష్మణ్, జితేందర్, శ్రీకాంత్, శ్యామ్, వినోద్,రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీలకు ఉచిత వైద్యశిభిరం అభినందనీయం

### -కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి

### -ముఖ్య అతిథిగా హాజరైన మమత ఆసుపత్రి ఎండి. వసంతలక్ష్మి

జిన్నారం, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధిః బొల్లారం పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిఓని మల్లన్న ఆలయ సమీపంలో మమత ఆసుపత్రి సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య శిభిరాన్ని కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ శిభిరాన్ని మమత ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిపుణులైన గైనకాలజిస్టులు గర్భిణీలకు స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి ఎండి పువ్వాడ





నయన్‌రాజ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన గర్భిణీ మహిళలకు ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్పోరేట్ స్థాయి వైద్యస ఏవలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎం.డి. వసంతలక్ష్మి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం ఆసుపత్రి తరుపున వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ వైద్య శిభిరంలో సుమారు వేయి మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం మా అంభీ మహిళా సేవా సమితి సభ్యులు వసంత లక్ష్మిని గజమాలతో సన్మానించారు. తదనంతరం స్థానిక మల్లన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వి. హనుమంత్‌రెడ్డి, బొల్లారం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నిహారిక గోపాలమ్మ చంద్రయ్య, ఆంజనేయులు గౌడ్, మమత ఆసుపత్రి పిఆర్ఓ రాజ్‌గోపాల్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు , మాజీ ఎంపిటిసి రాజు, నాయకులు చక్రపాణితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

గజ్వేల్, ఆగస్టు 29, మనం న్యూస్ః వచ్చే ఎన్నికల్లోనూ ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలోని 6, 7వ వార్డుల నుండి వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ ఎస్‌లో చేరిన వారిలో సంగుపల్లి నుండి ర్యాకం నర్సింలు, ర్యాకం ముతాయలు, ర్యాకం నరేందర్, బైరం విజయ్ బాబు, సదానందం, స్వామి, మన్నె సదానందం, రంగయ్య, మన్నె గణేష్, మన్నె బిక్షపతి, బడే రవి, కొల్గూరు భాస్కర్, బడె అశోక్, బైరం బాబు, బడె నర్సింగ్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబ నర్సింలు, 7వ వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, బాసాడి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# రఘున్నకే మా మద్ధతు... రఘున్నతోనే మేము



### నియోజకవర్గ అభివృద్ధి రఘున్నతోనే సాధ్యం

### బీజేపికి జై కొట్టిన పెద్ద తండా యువకులు

### ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో పెద్ద ఎత్తున బీజేపిలో చేరిన యువకులు

దుబ్బాక టౌన్, ఆగస్టు 29, మనం న్యూస్ః నిత్యం ప్రజల కోసం పరితపించే, ప్రజల పక్షాన నిలిచే దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నతోనే మేముంటామని, ఆయనకే మా పూర్తి మద్ధతు అందిస్తామని పెద్ద తండా యువకులు పేర్కొన్నారు. నార్సింగి మండలం నర్సంపల్లి పెద్దతండా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు వంద మంది యువకులు మంగళవారం రోజున దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు బీజేపి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రఘునందన్‌రావుతోనే సాధ్యమవుతుందని, సుమారు పదేళ్లపాటు ఎంపిగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గానికి ఏమీ చేయలేదని, కానీ నేడు ఎమ్మెల్యేగా నిలిచి దుబ్బాక నియోజకవర్గానికి ఏం చేయగలడని వారు ఎద్దేవా చేశారు. కేవలం రెండున్నరేళ్లలోనే దుబ్బాక నియోజకవర్గ ప్రజల కోసం ఎంతగానో శ్రమించి ప్రజల కష్టాలు తీర్చిన నాయకుడు ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు.



### -బీజేపిలో చేరిన రుద్రారం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడాల బిక్షపతి

అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడాల బిక్షపతి మంగళవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. దశాబ్ధాలుగా వెనుకబడ్డ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు చొరవ అభినందనీయమన్నారు. వారి వెంట దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ఉంటారని పడాల బిక్షపతి అన్నారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే రఘునందన్‌రావును గెలిపించితీరుతామన్నారు.

# దళితబంధు పథకం ప్రతి దళితుడికి ఇవ్వాలి

**-బీజేపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి**

**-దళితమోర్చ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా**

గజ్వేల్, ఆగస్టు 29, మనం న్యూస్ః దళితబంధు పథకం ప్రతి దళితుడికి ఇవ్వాలని బీజేపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, ప్రధాన కార్యదర్శి నత్తిశివకుమార్‌లు అన్నారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రతి దళితులకు దళితబంధు పథకం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై వివక్ష చూపుతూ రోజురోజుకు






దళితులను కేసీఆర్ అణిచివేస్తున్నారన్నారు. దళితులను కేవలం రాజకీయాల ఓట్ల కోసమే వాడుకుంటున్నాడన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తాని మొదటిసారి మోసం చేసి గెలిచాడని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి రెండవసారి మోసం చేశాడని, ఇప్పుడు దళితబంధు అని మరోసారి మోసం చేయడానికి కేసీఆర్ పన్నాగం పన్నుతుడన్నాడన్నారు. నేడు కేసీఆర్‌ను దళిత సమాజం నమ్మే పరిస్థితుల్లో లేరని, ఈసారి ఓడించి ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేయడం జరుగుతుందన్నారు. కావున దళితులంతా ఏకమై బిఆర్ఎస్‌ను ఓడించానలి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్, ఎల్కంటి సురేష్, పట్టణ అద్యక్షులు ఉప్పలమధుసూదన్, మండల అధ్యక్షులు పంజాల అశోక్‌గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## విఆర్ఏ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



దౌల్తాబాద్, ఆగస్టు 29, మనం న్యూస్ః ఇటీవల ఆత్మహత్యకు చేసుకున్న విఆర్ఏ కుటుంబాన్ని మంగళవారం రోజున దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు పరామర్శించి ఓదార్చారు. మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామానికి చెందిన విఆర్ఏ నగేష్ ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని, ఎల్లప్పుడూ ఆదుకుంటామని భరోసానిచ్చారు. అదేవిధంగా పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన అబ్రమైన నరేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండ పార్టీ అధ్యక్షులు పోతురాజు కిషన్, సర్పంచ్ లావణ్య నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, జిల్లా నాయకులు కుమ్మరి నర్సింలు, భూపాల్‌ఎరడ్డి, రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మంద అనిల్‌రెడ్డి

**నియామక పత్రం అందించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



దుబ్బాక టౌన్, ఆగస్టు 29, మనం న్యూస్ః భారతీయ జనతా పార్టీలో నాయకులు, కార్యకర్తలు అంతా సమానమే అని, పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారిని పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తూ ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దుబ్బాక మండలం అచ్చుమాయపల్లి గ్రామానికి చెందిన బీజేపి సీనియర్ నాయకులు మంద అనిల్‌రెడ్డిని రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియమించగా మంగళవారం రోజున స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు అనిల్‌రెడ్డికి నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కంకణబద్ధులై బీజేపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న వేల అరాచకాలకు తెరతీసిందని, వాటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ బీజేపి గెలుపుకు కృషి చేయాలన్నారు. అనంతరం మంద రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా నియమించబడ్డ అనిల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ బాధ్యతను అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. గతంలో బీజేపి మండల పార్టీ అధ్యక్షులుగా అనేక కార్యక్రమాలు చేపట్టానని, వాటి స్ఫూర్తితో నేడు పెరిగిన బాధ్యతను మరింత శక్తితో శక్తివంచన లేకుండా దుబ్బాక నియోజకవర్గంలో మరోసారి కాషాయ జెండా ఎగురవేసేందుకు కృషి చేస్తానన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం ప్రజల్లోకి తీసుకువెళ్తూ తెరాస ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచకాలను వివరించి బిఆర్ఎస్‌ను గద్దె దించేందుకు కృషి చేస్తానన్నారు. బీజేపితోనే ప్రజలకు సంక్షేమ పథకాలు సరైన రీతిలో అందుతాయన్నారు. తనకు ఈ బాధ్యత రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి కార్యదర్శి కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, రఘోత్తంపలి సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి, బీజేపి నాయకులు మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, వినీత్ గౌడ్ రాగుల, రమేష్‌రెడ్డి, నిహాల్ గౌడ్, పల్లె మనోజ్, సుంకోజి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిసిలంతా ఐక్యం కావాలి

**బిసి సంఘాల ఐక్యవేదిక నేతలు ఐలయ్య, భాస్కర్**

జగదేవ్‌పూర్, ఆగస్టు 29, మనం న్యూస్ః రాజ్యాధికారం దిశగా బిసి కులాలు అడుగులు వేయాలని, అధికారం కోసం సమిష్టి పోరాటాలు చేయాలని బిసి సంఘాల జేఏసి నేతలు కామల్ల ఐలయ్య, గాడిపల్లి భాస్కర్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం జగదేవ్‌పూర్‌లో బిసి కులాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బిసి కులాలు 60 శాతం వరకు ఉంటే చట్ట సభలకు వచ్చే సరికి జనాభా ప్రకారం సీట్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిలంతా ఐక్యంగా ఉంటే రాజకీయంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. బిసిలకు పదవులు బిక్ష కాదని, హక్కు అని వివరించారు. సెప్టెంబర్ 5న గజ్వేల్‌లో నిర్వహించే బిసి సంఘాల గర్జన సభకు బిసిలు తరలి రావాలని పిలుపునిచ్చారు.

**బిసి కులాల ఐక్యవేదిక మండల కన్వీనర్‌గా బలరాం**

జగదేవ్‌పూర్ మండల బిసి కులాల ఐక్యవేదిక అడహక్ కమిటీని ఎనునకున్నారు. కన్వీనర్‌గా జర్నలిస్టు బలరాం, కో కన్వీనర్‌లుగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు, కంచుల బాల్‌రాజు, వేణు, భూమయ్య, మల్లేశం, హరిప్రసాద్, వెంకటయ్య, శ్రీరాములు, యాదగిరి, బాల్‌నర్సయ్య, జహంగీర్, పాండు గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.



## పయనీర్ పి3546 ఆధ్వర్యంలో రక్షాబంధన్ సంబరాలు



దౌల్తాబాద్, ఆగస్టు 29, మనం న్యూస్ః పయనీర్ బ్రాండ్ సీడ్స్‌పై రైతుల నమ్మకాన్ని అభినందిస్తున్నామని, సంవత్సరాలుగా మీ అద్భుతమైన మద్ధతు, నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పయనీర్ కంపెనీ సేల్స్ స్టాఫ్ భాను ప్రకాష్, సంగమేశ్వర్ నాగప్ప అన్నారు. మంగళవారం పయనీర్ పి3546 ఆధ్వర్యంలో రక్షాబంధన్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకంతో రాబోయే 50 ఏళ్లపాటు కూడా ఈ దీర్ఘకాలిక బంధాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు. తమపై నమ్మకం ఉంచండి, వచ్చే సంవత్సరాల్లో మేము మీకు అండగా ఉండి అత్యుత్తమ ఉత్పత్తులు అందిస్తామన్నారు. యాసంగి సాగులో అనుకూలమైన పి3546 మొక్కజొన్న, అధిగుబడినిచ్చే 27పి37 సాగు చేసి అధిక దిగుబడులు పొంది రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ భీంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునే కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి



**-ప్రాజెక్టుల నిర్మాణంతో రైతుల్లో భరోసా నింపిన కేసీఆర్**

**-ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

గజ్వేల్, ఆగస్టు 29, మనం న్యూస్‌: గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్‌ను ప్రజలు తరిమికొట్టడం ఖాయమని ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల నిర్మాణంతో ఈ ప్రాంత రైతుల్లో భరోసా నింపిన సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా హార్టికల్చర్ యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీ, ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుతో గజ్వేల్ ప్రాంతం విద్యాపరంగా దూసుకువెళ్తుందన్నారు. ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయిన ప్రతిపక్షాల గత 50 ఏళ్లుగా ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఎన్నికల సందర్భంగా గతంలో అమ్ముడుపోయిన కాంగ్రెస్ నేతలు మళ్లీ అమ్ముడుపోవడానికి సిద్ధంగా ఉండాల యువత తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి ఫలితంగా చెరువులు, కుంటలు నీటితో కళకళలాడుతుండడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామాల్లో ఏకగ్రీవ తీర్మానాలు చేసి సీఎం కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతామన్నారు.

## చింతా ప్రభాకర్‌కు ఘన సన్మానం




సంగారెడ్డి, ఆగస్టు 29, మనం న్యూస్‌: సీఎం కేసీఆర్ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను ప్రకటించడం పట్ల బొబ్బిలి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నల్లోల కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో చింత ప్రభాకర్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింత ప్రభాకర్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంతోష్ గౌడ్, ఉప సర్పంచ్ సురేష్, మసూద్, శ్రీశైలం, సిద్దన్న, కృష్ణారెడ్డి, మల్లన్న, హుస్సేన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## వనదుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



పాపన్నపేట, ఆగస్టు 29, మనం న్యూస్‌: నర్సాపూర్ ఎమెమల్యే మదన్ మోహన్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలు మంగళవారం ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను వేరువేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి సార శ్రీనివాస్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆలయ ఈఓ సార శ్రీనివాస్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా శ్రీ సంతోషిమాత దేవాలయ వార్షికోత్సవ ముగింపు



సిద్దిపేట రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్‌: సంతోషిమాత దేవాలయ 31వ వార్షికోత్సవ ముగింపు సందర్భంగా సిద్దిపేట పట్టణ పురవీధుల్లో అమ్మవారి రథాన్ని ఊరేగించారు. ఆలయ అర్చకులు పాడిచేటి రామకృష్ణ, ఉమాపతి రామేశ్వర శర్మ, ఆలయ పాలకమండలి, కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణలో ఈ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా మాంకాల నవీన్‌కుమార్ మాట్లాడుతూ దేవాలయ వార్షికోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ కాచం కాశీనాథ్, తమ్మిశెట్టి వీరేశం, కిష్టయ్య, గాదగోని సత్యం, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మామిడి మోహన్‌రెడ్డి భరోసా



దౌల్తాబాద్, ఆగస్టు 29, మనం న్యూస్‌: దౌల్తాబాద్ మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన రాజయ్య సతీమణి పోచమ్మ ఇటీవల మరణించిన విషయం విధితమే. అయితే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి పిఏసిఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, ఆత్మకమిటీ డైరెక్టర్ సుదర్శన్, దౌల్తాబాద్ యూత్ ప్రెసిడెంట్ చింటులు రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా మామిడి మోహన్‌రెడ్డి నిలుస్తారన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**సీనియర్ జర్నలిస్టు కాల్వలింగం తల్లి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

దుబ్బాక, ఆగస్టు 29, మనం న్యూస్‌: బాధిత కుటుంబాలను ఆదుకోవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని దుబ్బాక మ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం దుబ్బాక పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాల్వ లింగం మాతృమూరిత నర్సవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గన్నె బుచ్చిరెడ్డిని పరామర్శించి వారి





ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన దుర్సోజు ప్రవళిక కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

**-జర్నలిస్టు తల్లి మృతి పట్ల పలువురి పరామర్శ**

దుబ్బాక పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాల్వ లింగం తల్లి నరసవ్వ మృతి చెందిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారితోపాటు కౌన్సిలర్‌లు ఆస యాదగిరి, బత్తుల స్వామి, కో ఆప్షన్ మెంబర్ ఆస స్వామి, మజీద్ కమిటీ మండల అధ్యక్షులు ఎండి. చాంద్‌మియాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**-కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మార్కండేయులు**




సిద్దిపేట రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్‌: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల ఆసక్తి కనబరిచినట్లయితే శారీరక, మానసిక ఉల్లాసంతో ఉండడంతో పాటు చదువుపై ఏకాగ్రత, శ్రద్ధ పెరుగుతాయని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మార్కండేయులు తెలిపారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాలీబాల్, ఖో - ఖో, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన టీమ్‌లకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. అలాగే ఖో-ఖో నేషనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థిని మాన్యశ్రీని ప్రిన్సిపల్ అభినందించారు.

## సాగునీరు అందించిన దేవుడు సీఎం కేసీఆర్

**రామాయంపేట కాలువకు నీరు వదిలిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి**



గజ్వేల్, ఆగస్టు 29, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని దండుగ అన్న రోజుల నుండి వ్యవసాయం ఒక పండుగ అనే స్థాయికి తీసుకువచ్చిన ఘనుడు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన దేవుడు సీఎం కేసీఆర్ అని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజున మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి వర్గల్ మండలంలోని గౌరారం వద్ద గల సంగారెడ్డి కాలువ నుండి రామాయంపేట కాలువకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి నీటిని విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి వారు మాట్లాడుతూ వర్షాలు సక్రమంగా కురియకపోవడంతో పంటలు దెబ్బతినే అవకాశం ఉండడంతో సాగునీటిని విడుదల చేయాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల ఆదేశాల మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. 24 గంటల కరెంటుతోపాటు రైతుబంధు, రైతుబీమా అందిస్తూ చెరువు కుంటల పునరుద్ధరణ చేయడం జరిగిందన్నారు. 54 కి.మీ.ల దూరం వరకు ఈ కాలువ ద్వారా గజ్వేల్, దుబ్బాక, మెదక్ నియోజకవర్గాలకు సాగునీరు అందుతుందన్నారు. గజ్వేల్‌లో 18471, దుబ్బాకలో 15747, మెదక్ నియోజకవర్గలంలో 6984 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## దైవ సంకల్పులు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు

**వారి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షం**

**ధూప దీప నైవేద్య పథకం పెంపు పట్ల అర్చకుల హర్షం**



సిద్దిపేట, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధిః రాష్ట్రంలోని ప్రతి చిన్న గ్రామాల్లోనూ ఉన్న పురాతన దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలకు నిధులు కేటాయించి బ్రాహ్మణులకు తోడ్పాటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే అని ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు కలకుంట్ల వెంకట నరసింహాచార్యులు అన్నారు. దైవ సంకల్పులైన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చొరవతో బ్రాహ్మణుల ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. అర్చకుల ధూప దీప నైవేద్యాల కోసం నెలకు రూ. 10 వేలు అందేలా ప్రభుత్వం జిఓ తీసుకువచ్చినందుకు గాను సిద్దిపేటలో దేవాలయాల అర్చకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాల అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. గతంలో నెలకు రూ. 2500 మాత్రమే ధూప దీప నైవేద్యాలకు చెల్లించే వారని, ఇప్పుడు దాన్ని రూ. 10 వేలకు పెంచడం హర్షనీయమన్నారు. జిల్లాలో ఈ పథకం కింద 450 దేవాలయాలు ఎంపికయ్యాయని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శ్రీ వైష్ణవ సంఘం అధ్యక్షులు చిలకమర్రి వెంకటరమణాచార్యులు, కృష్ణమాచారి, శ్రీనివాస్‌రావు, ఆంజనేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పాటుపడేది కాంగ్రెస్



దుబ్బాక, ఆగస్టు 29, మనం న్యూస్ః పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ అని, దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బిఆర్ఎస్, బీజేపి పార్టీలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం చేసింది శూన్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులలో దుబ్బాక ఆత్మగౌరవ యాత్రలో భాగంగా 102వ రోజు లచ్చపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందింది ఏమీ లేదన్నారు. ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, ఆనాడే రైతుల సంక్షేమం కోసం కూడవెల్లి వాగుపై 25 చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి హరీష్‌రావు దుబ్బాక, సిద్దిపేట రెండు కళ్లని చెప్పడమే తప్ప ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమ నేతకు పట్టం కట్టాలని గత ఉప ఎన్నికల్లో మాట్లాడిన మంత్రి హరీష్‌రావు నేడు ఆ ఉద్యమనేత కుటుంబానికి బిఆర్ఎస్ టికెట్ ఎందుకు ఇవ్వలేదో ప్రజలకు చెప్పాలన్నారు. పైసలకు అమ్ముకొని ఉద్యమ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ద్రోహం చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గ ఆత్మగౌరవాన్ని సిద్దిపేట వద్ద తాకట్టు పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలిపిస్తే సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాక అభివృద్ధి చేస్తామన్నారు. దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పడాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ ప్రాంత ప్రజలందరూ కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, నాయకులు ఆకుల భరత్, మంద శ్రీనివాస్, టి.పి. రాములు, సత్తు శ్రీనివాస్‌రెడ్డి, బాస మధు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

**మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు**




సిద్దిపేట, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధిః పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిది అని మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 14 అంశాలను పొందుపరచగా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎప్పటికప్పుడు వార్డులలో పర్యటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అనంతరం పాలకవర్గం సభ్యులు మున్సిపల్ ఛైర్మన్ ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ**

సిద్దిపేట, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధిః వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిద్దిపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ హెచ్చరించారు. గత వారం రోజుల నుండి సిద్దిపేట పట్టణంలోని పలు చౌరస్తాల్లో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా వారిని మంగళవారం ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి రమేష్‌బాబు ముందు హాజరుపరచడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆయన విచారణ జరిపి వారికి రూ. 10, 500 జరిమానా విధించగా, ఇందులో ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, దీని వల్ల మీతోపాటు ఇతరుల ప్రాణాలకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## స్వచ్ఛబడిని సందర్శించిన యునిసెఫ్ బృందం

**వ్యర్థాల నిర్వహణ పట్ల హర్షం**

సిద్దిపేట, ఆగస్టు 29, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ సూచనల మేరకు యునిసెఫ్ (ఇండియా) బృందం సభ్యులు సిద్దిపేటలో నిర్వహిస్తున్న స్వచ్ఛబడిని మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా వారికిమున్సిపల్ కమీషర్ సంపత్‌కుమార్, మల్లికార్జున్, కౌన్సిలర్ దీప్తి నాగరాజులు పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ కమీషన ర్ తడి చెత్త, పొడి చెత్త సేకరణ, ఎరువుల తయారీ విధానం వంటి వాటి గురించి వివరించారు. ప్లాస్టిక్ రహితంగా ఉండేలా జీరోవేస్ట్ హోమ్ ద్వారా వివరించడం, వ్యర్థాల నిర్వహణపై మరింత నిశితంగా డిజిటల్ తరగతుల ద్వారా వారికి వివరించారు. అదేవిధంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను , మొక్కల పెంపకం, హోం కంపోస్టింగ్, దేశీయ విత్తనాలు, గోశాల , శుభకార్యాల్లో ప్లాస్టిక్ పేపర్‌లు, గ్లాస్‌లకు ప్రత్యామ్నాయంగా స్టీల్ బ్యాంక్ వినియోగం గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా యునిసెఫ్ సభ్యులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ప్రత్యేకంగా సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో స్వచ్ఛబడి నిర్వహణ అభినందనీయమన్నారు. సందర్శించిన వారిలో యునిసెఫ్ ప్రతినిధులు వెంకటేష్, రాధిక శ్రీవాస్తవ్, రాఘవ్ అరోరాలు ఉన్నారు.

## గొల్లకురుమలను మోసం చేస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

సిద్దిపేట రూరల్, ఆగస్టు 29, మనం న్యూస్ః ఉచిత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గొల్ల కురుమ లబ్ధిదారులను గొర్రెలను విక్రయించే వారు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. గొల్లకురుమలకు ఉచితంగా అందించే యూనిట్ల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గొర్రెల యూనిట్లను కొనుగోలు చేసేందుకు మార్కుక్ మండలంలోని ఎర్రవెల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లగా అక్కడి గొర్రెల విక్రయదారు పెనుగొండ శ్రీరాములు ఎర్రవెల్లి లబ్ధిదారులను దుర్భాషలాడుతూ 21 గొర్రెలు ఉండవలసిన యూనిట్‌లో 17 గొర్రెలను మాత్రమే ఇచ్చి మోసం చేశాడని మార్కుక్ పోలీస్ స్టేషన్‌లో మండల పవువైద్యాధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గొర్రెల విక్రయదారులు గొర్రెలను విక్రయించాలన్నారు. అదేవిధంగా యూనిట్ల కొనుగోలుకు వెళ్తున్న అధికారులు సైతం అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందికర సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలన్నారు. తీసుకువచ్చిన గొర్రెలను లబ్ధిదారులు జాగ్రత్తగా కాపాడుతూ అనారోగ్యానికి గురి కాకుండా పశువైద్యాధికారుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.